**విలేకరులు కావలెను**

**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం

కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా

ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885

Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప

**రామకృష్ణ హాస్పిటల్స్**

పక్షవాతం, డిస్క్ సమస్యలు,

నడుమునొప్పి

మెడ నొప్పులకు

పూర్తి చికిత్స కలదు.

నిరుపేదలకు ఉచిత వైద్యం



**రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్**

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 315 | గురువారం 13 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

# మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం



## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

## మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

## డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

## పౌరసరఫరాల శాఖ సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, పవర్ న్యూస్

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలిం చాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందిం చాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉ ఒడాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరిం చారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం

..మిగతా 2లో



# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

## వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

## అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్

## మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటి వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ. 7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2లో

# అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

## జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు





న్యూఢిల్లీ, పవర్ న్యూస్

ప్రధాని నరేంద్ర మోడీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని

..మిగతా 2లో

# సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

## ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి

## అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి



హైదరాబాద్, పవర్ న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో

..మిగతా 2లో



# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

## ప్రస్తుత సంఖ్య ఆధారంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు

## తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ తీర్మానం

చెన్నై, ఆగస్టు 12 పవర్ న్యూస్

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్..

..మిగతా 2లో

# బీజేపీ అడ్డంకి రాజకీయాలు కాదు.. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, పవర్ న్యూస్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అడ్డుకుంటామని బీజేపీ నాయకులు మాట్లాడటం అర్థరహితమని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని విమర్శించారు. పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి సహకారంతో రహదారులు, వైద్య సదుపాయాలు, విద్య, పేదల సంక్షేమం తదితర రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు అడ్డంకులు సృష్టించాలని చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా ప్రతిఘటిస్తారని అన్నారు. "తెలంగాణ నుంచి కేంద్రానికి వచ్చే పన్నుల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా, కేంద్ర నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడంలో మీ బీజేపీ ఎంపీలు ఏం సాధించారు?" అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీజేపీ నాయకులకు సూచించారు. తెలంగాణపై నిజమైన ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. "అడ్డుకుంటాం.. నిలువరిస్తాం" అనే రాజకీయాలు మానుకుని, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి. పరకాల అభివృద్ధిని అడ్డుకోవడం కాదు, కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హితవు పలికారు. ప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరైనా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా ప్రశ్నిస్తారని ఆయన స్పష్టం చేశారు.



# ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను

..మిగతా 2లో

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

హైదరాబాద్, పవర్ న్యూస్




చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాలి : కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టు న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద దాదాపు రూ.16 వేల కోట్లు పంపిణీ చేశారని, కానీ ఈ పథకాన్ని చట్టసభల్లో ఆమోదింపచేయలేదని తెలిపారు. కేవలం జీవో ద్వారానే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏదైనా పథకం కొనసాగించాలంటే చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాల్సి ఉంటుందని విజయ గోపాల్ వాదించారు. ఈ పిటిషన్‌పై గత నెల 9న విచారణ జరిగిన సందర్భంగా కౌంటర్ దాకలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ : ఈరోజు జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సంక్షేమ కార్యక్రమమని, దీని కింద నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులు లబ్ధి పొందుతున్నారని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు తెలిపారు. వివిధ శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉన్నందున కౌంటర్ దాఖలు చేయడంలో ఆలస్యమైందని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ 4 వారాల గడువు కోరారు. నాలుగు వారాల గడువు ఇచ్చిన హైకోర్టు అప్పటివరకు కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

**మొదటి పేజీ తరువాయి...**

నేడు డీలిమిటేషన్‌పై తీర్మానాలను తీసుకువచ్చింది.

లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్‌కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్‌తో నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు. ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్స్‌ను కేంద్రం ముందుంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న 543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు

డిమాండ్లు ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి...**

వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల



కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.







# బ్యాంకింగ్ సేవలు కస్టమర్లకు మరింత చేరువ: ఏజీఎం సామ్రాట్

ఖైరతాబాద్, ఆగస్టు 12

బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు మరింత చేరువ అవుతూ సేవలను అందిస్తుందని బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సామ్రాట్ తెలిపారు. బుధవారం ఖైరతాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో కస్టమర్ రిలేషన్షిప్ కార్యక్రమాన్ని ఆయన డీజీఎం రోజా రమణి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సామ్రాట్ మాట్లాడుతూ... బ్యాంకింగ్ రంగంలో నూతన టెక్నాలజీ ని వినియోగిస్తూ సేవలను మరింత వేగవంతం చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కస్టమర్లకు అనేక పథకాలను అమలు చేస్తుందని వాటిని ఖాతాదారులకు వివరిస్తూ ఫలితాలు అందేలా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాయప్ప, తదితరులు పాల్గొన్నారు.









# మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**మొదటి పేజీ తరువాయి...**

చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.



# సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

**మొదటి పేజీ తరువాయి...**

మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం దిల్లీలో జరిగింది.

# పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలి

- నాడు సాక్ష్యంగా ఉన్న నేటి ఎమ్మెల్యే రేవూరి చొరవ చూపాలి
- యువ నాయకులు ఇంగిలి వీరేష్ రావు డిమాండ్



**పరకాల / పవర్ దినపత్రిక:**
పరకాలను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల డిమాండ్‌ను స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకుని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని యువ నాయకుడు ఇంగిలి వీరేష్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న ముఖ్యమంత్రి అధికారిక పర్యటన నిమిత్తం పరకాలకు వస్తున్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.
?ఈ సందర్భంగా ఇంగిలి వీరేష్ రావు మాట్లాడుతూ, గతంలో 2016లో రేవంత్ రెడ్డి గారు ప్రతిపక్షంలో (TDP ఫ్లోర్ లీడర్‌గా) ఉన్నప్పుడు తాము పరకాలను జిల్లా చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. నాడు తాము ఆ వినతి పత్రం సమర్పిస్తున్న సమయంలో, నాటి టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, నేటి పరకాల ఎమ్మెల్యేగా ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి గారే స్వయంగా ప్రత్యక్ష సాక్ష్యంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. నాడు పరకాలకు జిల్లా కేంద్రమయ్యే అన్ని అర్హతలు ఉన్నాయని రేవంత్ రెడ్డి గారు అంగీకరించిన విషయానికి రేవూరి ప్రకాష్ రెడ్డి గారే పెద్ద సాక్షి అని పేర్కొన్నారు.
?నేడు రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి హోదాలో పరకాలకు వస్తున్నందున, నాటి ఆయన హామీని, నాడు సాక్ష్యంగా ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి గారే స్వయంగా ముఖ్యమంత్రికి గుర్తు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల, యువత ఆకాంక్షను ముఖ్యమంత్రికి వివరించాలని డిమాండ్ చేశారు. పరకాల చుట్టుపక్కల ప్రాంతాల పరిపాలనా సౌలభ్యం, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చేత జిల్లా ప్రకటన చేయించేలా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు చొరవ చూపాలని ఇంగిలి వీరేష్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి రంజిత్, దాసరి సాయి, కృపేందర్ రెడ్డి, నిఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ





**ఆత్మకూరు / పవర్ దినపత్రిక:**
భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా “హర్ ఘర్ తిరంగా” మరియు తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ సమైక్యతను, దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఉత్సాహం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతదేశం పట్ల తమకున్న గౌరవాన్ని, జాతీయ పతాకంపై ఉన్న అభిమానాన్ని విద్యార్థులు ఘనంగా చాటుకున్నారు.
“విద్యార్థులే దేశ భవిష్యత్తు. విద్యార్థుల శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తితోనే భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది” అని పేర్కొంటూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ ఆత్మకూరు మండల కేంద్రంలో ఉత్సాహభరితంగా సాగి జాతీయ స్ఫూర్తిని నింపింది. భారతదేశం కోసం ప్రాణాల ర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, దేశ సరిహద్దుల్లో వీర మరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ నివాళులు అర్పిం చారు. ఈ ర్యాలీలో ఆత్మకూరు మండల కేంద్రంలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, BJYM జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, RTI కన్వీనర్ ఎదులపురం శ్రావణ్ కుమార్, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శులు బయ్యా పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, జిల్లా నాయకులు సముద్రాల రవి, మామునూరి శ్రీనివాస్, టింగిలికారి సత్యనారాయణ, ఊగ సాయి కృష్ణ, BJYMఅధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, మండల నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, పూజారి రవీందర్, బొల్లేపల్లి రాజు గౌడ్, ముద్దర గోపాల్, జక్కుల మహేందర్, తిప్పని రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్, బూత్ అధ్యక్షులు యదా కుమార్, కిరణ్, సర్దార్, రజినీకాంత్, రాచర్ల నరేష్, పోగుల యాదగిరి, రాజేందర్, మాలగం, స్వామి, సునీల్ రెడ్డి, సునీల్, వేల్పుగొండ రవి, సుధాకర్, రత్నాకర్, కైలాసపతి, వాడికార్ రాజు, ప్రవీణ్, వీరస్వామి పాల్గొన్నారు.

---

# BJP Should Stop Obstructionist Politics and Join Telanganaµs Development

**Dr. Perumandla Ramakrishna**

**Hanamkonda:**



Senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust Dr. Perumandla Ramakrishna strongly criticized the BJP leaders for their statements that they would obstruct Chief Minister A. Revanth Reddy and questioned the purpose of such politics.

He said that the Congress government under the leadership of Chief Minister Revanth Reddy is working for the overall development of Telangana, while Parkal MLA Rewuri Prakash Reddy is actively working for the development of the Parkal constituency. Development works in roads, healthcare, education, infrastructure and welfare of poor and weaker sections are being taken forward.Instead of trying to obstruct the Chief Minister, BJP leaders should explain to the people what they have brought to Telangana from the Centre. How much central funding, projects and support have BJP MPs secured for Telangana?µµ Dr. Ramakrishna questioned.He further said that if BJP leaders genuinely care about Telangana and Parkal, they should work with the State Government and put pressure on the Central Government to bring more funds, projects and development initiatives to the State.Politics of »we will obstructµ or »we will stopµ is not in the interest of the people. The BJP should stop creating obstacles and instead become a partner in Telanganaµs development and in solving the problems of poor and common people,µµ he said.Dr. Ramakrishna warned that any attempt to obstruct development works would be strongly questioned by Congress leaders and workers through democratic means.He also urged BJP leaders to focus on bringing central projects and funds to Telangana rather than creating unnecessary political controversies.





# చిరు సినిమాకు.. టైటిల్ ఫిక్స్!

## 'కదిరి'గా మెగాస్టార్ మాస్ ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి తన 158వ సినిమా టైటిల్‌ను స్వయంగా లీక్ చేశారు. వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' సక్సెస్ మీట్‌లో పాల్గొన్న చిరంజీవి.. దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన కొత్త చిత్రానికి 'కదిరి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు వెల్లడించారు. దీంతో #ChiruLeaks మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది.సంగీత దర్శకుడు తమన్ వద్దని వారిస్తున్నప్పటికీ చిరంజీవి సరదాగా సినిమా టైటిల్‌ను బయటపెట్టారు. అంతేకాదు,తన పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న 'కదిరి' టీజర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి–బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రియమణి కథానాయికగా నటిస్తుండగా.. రచితా రామ్, నివేదా పేతురాజ్, అనశ్వర రాజన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.కేవీఎన్‌ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.




# అల్లరి నరేష్ తో రంభ ఊర్వశి మేనక

- నవ్వుల విందుకు రెడీ
- సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు..
- విడుదలైన టీజర్ !

కొంతకాలంగా సీరియస్ కథల్లో నటిస్తున్న అల్లరి నరేష్ మరోసారి కామెడీ జానర్‌లోకి వచ్చారు. ఆయన హీరోగా నటించిన 'రంభ ఊర్వశి మేనక' చిత్రం సెప్టెంబర్ 4న విడుదల కానుంది. తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచింది.కథ మొత్తం ఓ మాయా పుస్తకం చుట్టూ తిరుగుతుంది. ఆ పుస్తకం ద్వారా ఇంద్రలోకానికి ద్వారాలు తెరుచుకుని రంభ, ఊర్వశి, మేనకలు భూమిపైకి వస్తారని నరేష్ నమ్ముతాడు. దేవకన్యల రాకతో గ్రామంలో జరిగే పరిణామాలే కథగా తెలుస్తోంది.చాలాకాలం తర్వాత అల్లరి నరేష్ పూర్తిస్థాయి కామెడీ పాత్రలో కనిపించనుండగా.. వెన్నెల కిషోర్ ఇంద్రుడి పాత్రలో నవ్వులు పంచనున్నారు. సురభి కథానాయికగా నటిస్తుండగా, రాశి సింగ్, విష్ణుప్రియ, ప్రిషా సింగ్‌లు దేవకన్యల పాత్రల్లో కనిపించనున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ నిర్మిస్తున్న ఈ ఫాంటసీ కామెడీ చిత్రం సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రుక్మిణి వసంత్‌కు మరో క్రేజీ ఆఫర్..

- మాలీవుడ్ ఎంట్రీకి రెడీ
- నివిన్ పౌలీ సరసన హీరోయిన్‌గా ఛాన్స్
- 'కాంతారా చాప్టర్ వన్'తో నటిగా ప్రత్యేక గుర్తింపు
- ఎన్టీఆర్ 'డ్రాగన్'లోనూ కీలక పాత్ర

ఒక్క సినిమాతో సక్సెస్ అందుకున్న హీరోయిన్లకు వరుస అవకాశాలు రావడం సాధారణమే. ప్రస్తుతం యువ కథానాయిక రుక్మిణి వసంత్ విషయంలోనూ ఇదే జరుగుతోంది. 'సప్త సాగరాలు దాచే ఎల్లో'తో వెండితెరకు పరిచయమైన ఆమె.. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'తో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. అనంతరం శివకార్తికేయన్ సరసన 'మదరాసి'లో నటించారు.'కాంతారా చాప్టర్ వన్'తో రుక్మిణికి మరింత గుర్తింపు వచ్చింది. క్లైమాక్స్‌లో ప్రతికూల ఛాయలున్న పాత్రలో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న 'డ్రాగన్'లోనూ కథానాయికగా నటిస్తున్నారు.తాజాగా మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ సరసన నటించే అవకాశం రుక్మిణికి దక్కింది. షూటింగ్ ప్రారంభమైన సందర్భంగా క్లాప్‌బోర్డు పట్టుకున్న ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేయడంతో మాలీవుడ్ ఎంట్రీ అధికారికమైంది. టాలీవుడ్, కోలీవుడ్ తర్వాత మలయాళంలోనూ వరుస అవకాశాలు అందుకుంటున్న రుక్మిణి.. అక్కడ ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.




# డెనిమ్ డ్రెస్‌లో దివి

## స్టైలీష్‌గా అందాల ఆరబోత

టాలీవుడ్ నటి దివి తన స్టైలిష్ లుక్‌తో మరోసారి ఆకట్టుకుంది. నల్లటి లేస్ క్రాప్ టాప్‌పై ట్రెండీ డెనిమ్ జాకెట్, మ్యాచింగ్ డెనిమ్ స్కర్ట్ ధరించి, స్టేట్‌మెంట్ సన్‌గ్లాసెస్, లేయర్డ్ నెక్లెస్‌లు, బ్రేస్‌లెట్‌లతో ఆమె ఫ్యాషన్ లుక్‌ను పూర్తి చేసింది. గ్రాఫిటీ గోడ ముందు చేతులు పైకెత్తి, గాలికి ఎగురుతున్న జుట్టుతో ఆమె ఇచ్చిన పోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోలు ఆమె ఆత్మవిశ్వాసాన్ని, ఫ్యాషన్‌పై ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తూ సోషల్ మీడియాలో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.



# ఎన్టీఆర్‌కు భుజానికి శస్త్రచికిత్స..

- కిమ్స్‌లో సర్జరీ.. ఎనిమిది వారాల విశ్రాంతి
- 'డ్రాగన్'కు మరో బ్రేక్?
- షూటింగ్ మరింత ఆలస్యం అయ్యే అవకాశం

: స్టార్ హీరో ఎన్టీఆర్‌కు భుజానికి శస్త్రచికిత్స జరగనుంది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్న ఆయనకు ఇటీవల భుజానికి గాయం కావడంతో వైద్యులు సర్జరీ చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో బుధవారం నిపుణులైన వైద్యుల బృందం శస్త్రచికిత్స నిర్వహించనుంది. సర్జరీ అనంతరం వైద్యుల సూచన మేరకు ఎన్టీఆర్ విశ్రాంతి తీసుకోనున్నారు. ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తామని ఆయన టీమ్ తెలిపింది.



**ఎనిమిది వారాల విశ్రాంతి**

రెండు వారాల క్రితమే ఎన్టీఆర్ భుజానికి గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న ఆయన.. సర్జరీ అనంతరం సుమారు ఎనిమిది వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నప్పటికీ.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

**'డ్రాగన్' షూటింగ్‌కు బ్రేక్?**

ఎన్టీఆర్ గాయంతో 'డ్రాగన్' షూటింగ్‌కు బ్రేక్ పడే అవకాశం ఉంది. సర్జరీ తర్వాత ఎనిమిది వారాల విశ్రాంతి అవసరం కావడంతో షూటింగ్ షెడ్యూల్ వాయిదా పడే అవకాశముంది. ఇప్పటికే పలుమార్లు వాయిదాపడిన ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కావచ్చనే ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ పూర్తిగా కోలుకున్న తర్వాతే షూటింగ్‌లో పాల్గొననున్నారు. దీంతో సినిమా విడుదల తేదీపై ప్రభావం ఉంటుందా అనేది ఆసక్తికరంగా మారింది.